



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు 07


పీఎం జన్ మన్ అన్ని పనులను

## త్వరితగతిన పూర్తిచేయాలి

- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్

2లో



ఆది కర్మయోగి పథకం ద్వారా

## గిరిజనుల అభివృద్ధికి కృషి

**- కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభునాయర్**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆది కర్మయోగి పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభునాయర్ అన్నారు. గురువారం న్యూఢిల్లీలోని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యాలయంలో నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణలోని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో రహదారులు, పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, అంగన్వాడి కేంద్రాలలో వసతులు, ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాల కొరకు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. గిరిజన గ్రామాలలో ఆది సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ( మిగితా...2లో )

వర్షాల నేపథ్యంలో అధికారులు

## అప్రమత్తంగా ఉండాలి


**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కల గుట్ట గ్రామం గాంధారి ఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, నీటిపారుదల శాఖ డి.ఈ.శారదలతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్




- నిందితుని వద్దనుండి ఒక ఆటో,6 క్వింటల రాయితీ బియ్యం స్వాధీనం- శివాజీ చౌక్ నందు ఆంధ్ర కిరాణా యజమాని అరెస్టు- ఇదివరకే ఇతనిపై పలు కేసులు నమోదు - దుకాణం జప్తు కొరకు ఆర్డిఓకు సిఫార్సు - సిఐ బి సునీల్ కుమార్

2 లో

## కేశవపట్నంలో

కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు,1 మాక్స్ స్వాధీనం
- 120 మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి తనిఖీలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2 లో



## విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాల పరిధిలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల (ఇ/మీ) పరిధిలో జరుగుతున్న నిర్మాణం పనులను మండల పరిషత్



అభివృద్ధి అధికారి మోహన్‌తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మిగితా. 2లో

పిర్యాదు దారులతో

## మర్యాదగా ప్రవర్తించాలి

- నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- రామగుండం సిపి. అంబర్ కిషోర్ ఝూ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని రామగుండం పోలిస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలిసు అధికారులకు, సిబ్బందికి సూసించారు. గురువారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టూటౌన్ పోలిస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందగర్భంగా పెండింగ్ కేసులు, ఇతర అంశాలను సీపీ పరిశీలించారు. సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూసించారు. నేరాల నియంత్రన పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని అధికారును సీపి అదేహించారు. కాగా పోలిస్టేషన్ లోని ఫైళ్ళు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను చూసి ఎస్సై కిరణ్ కుమార్ ను సీపీ అభినందించారు. సీపి వెంట మంచిర్యాల డీసీపీ బాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ ఏ. రవికుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ హనూక్, టూ టౌన్ ఎస్సై చిలుముల కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## వర్షంలోనూ సైతం రైతన్నకు తప్పని యూరియా తిప్పలు

**కడెం, సెప్టెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్ :**



నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద యూరియా కోసం రైతులు ఉదయం నుండి భారీ వర్షం కారణంగా యూరియా కోసం చెప్పులను క్యూ లైన్ లో పెట్టి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు పడిగాపులు కాస్తున్నారు. యూరియా దొరుకుతుందో, దొరకదో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాలు పొట్టకు వచ్చాయని యూరియా అందకపోతే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు యూరియా కోసం గత 3 రోజులుగా పిఎసిఎస్ చుట్టూ తిరుగుతున్న యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా యూరియా కష్టాలు రావడం పాలకుల నిర్లక్ష్యాలను నిదర్శనమని రైతులు మండిపడుతున్నారు.

# పీఎం జన్ మన్ అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

పీఎం జన్ మన్ కార్యక్రమంలోని అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్ కలెక్టర్లను ఆదేశించారు.పీఎం జన్ మన్ (ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం అమలుపై గురువారం ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని పలువురు కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభూ నాయర్ మాట్లాడుతూ, గిరిజన ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పీఎం జన్ మన్ కింద ఆధార్ కార్డుల నమోదు, ఆయుష్ కార్డులు, జన్ ధన్ ఖాతాల వినియోగం, పక్కా గృహాల నిర్మాణం, పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డులు, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలను కలెక్టర్లు పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. ఆది కర్మయోగి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే స్థల సేకరణ, మౌలిక వసతుల నిర్మాణ పురోగతి అంశాలను వివరంగా తెలుసుకున్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, పీఎం జుగా, దర్తి అబా, ఆది కర్మయోగి కార్యక్రమాల్లోని అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలోని 24 హాబిటేషన్లలో 771 పక్కా గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆది కర్మయోగి కింద 9 బ్లాకులు, 32 హాబిటేషన్లలో గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఐదేళ్ల ప్రత్యేక కార్యాచరణ అమలు పరుస్తామని చెప్పారు. అదేవిధంగా ఆది సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి గిరిజన సమాజానికి నూతన అంగన్వాడీలు, వసతి గృహాలు, మల్టీ పర్పస్ సెంటర్లు, ప్రైమరీ పాఠశాలలు, రోడ్డు కనెక్టివిటీ వంటి మౌలిక వసతులను




కల్పించేందుకు చర్యలు ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి పథకం ద్వారా
# గిరిజనుల అభివృద్ధికి కృషి

**- కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభునాయర్**

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆది కర్మయోగి పథకం అమలులో భాగంగా జిల్లాలోని 12 మండలాలలో గల




102 గిరిజన గ్రామాలలో బ్లాక్ స్థాయి మాస్టర్ ట్రైనర్లు, విద్యాశాఖ అధికారులతో గ్రామస్థాయిలో శిక్షణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్య, వైద్యం,గిరిజన సంక్షేమం, త్రాగునీ,విద్యుత్, వ్యవసాయ రంగాల అభివృద్ధి, రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి గిరిజన గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గిరిజన గ్రామాల అభివృద్ధిలో భాగంగా 2030 సంవత్సరం వరకు కార్యాచరణ రూపొందిస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, వైద్య శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**- నిందితుని వద్దనుండి ఒక ఆటో, 6 క్వింటల రాయితీ బియ్యం స్వాధీనం - శివాజీ చౌక్ నందు ఆంధ్ర కిరాణా యజమాని అరెస్టు - ఇదివరకే ఇతనిపై పలు కేసులు నమోదు - దుకాణం జప్తు కొరకు ఆర్డిఓకు సిఫార్సు - సిఐ బి సునీల్ కుమార్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని శివాజీ చౌక్ ప్రాంతంలో ఆంధ్ర కిరాణం యజమాని నిందితుడు షేక్ అయూబ్ బ్రాండెడ్ రైస్ సంచులలో పిడిఎస్ రైస్



నింపుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఘటనలో, నిందితుని అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇతనిపై ఇదివరకే ఆదిలాబాద్ పట్టణంలో పలు కేసులలో నిందితుడుగా ఉన్నట్లు అమాయక ప్రజలను రాయితీ బియ్యం సంచులలో నింపి బ్రాండెడ్ పేరుతో అమ్ముతూ పట్టుబడడం జరిగిందని తెలిపారు. ఇతని వద్దనుండి ఆరు క్వింటల్లా రాయితీ బియ్యాన్ని మరియు ఒక ఆటోని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. తరచూ పదేపదే నేరాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న సందర్భంలో ఇతని దుకాణాన్ని జప్తు చేయడం కొరకై ఆదిలాబాద్ ఆర్డిఓకి సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు.

## విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన
# పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. స్థానిక ప్రజలకు



వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా ప్రతి ఇంటికి సరిపడా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అదాని సిమెంట్ కంపెనీ కార్మికులకు బోనస్

**కాసిపేట, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ ఒరియంట్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం, గుర్తింపు సంఘం మధ్య బోనస్ విషయంలో చర్చలు సఫలమయ్యాయి. పర్మినెంట్, లోడింగ్ కార్మికులకు రెండేళ్ల ఒప్పందంలో భాగంగా 2024 - 25 సంవత్సరంకు గాను గతంలో ఉన్న రూ.3500లకు మొదటి ఏడాది రూ.4000 రూపాయలు కలిపి రూ.39,500 లు,రెండో ఏడాది 2000 రూపాయలు కలిపి రూ. 41500 ఇవ్వడానికి యాజమాన్యాన్ని ఒప్పించినట్టు గుర్తింపు సంఘం నాయకులు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈ ఏడాదికి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వడానికి ఒప్పందం జరిగినట్లు తెలిపారు. గతంలో కాంట్రాక్టు కార్మికులకు రూ 16800 లకు ఈ ఏడాది 1000 రూపాయలు కలిపి 17800 ఇస్తున్నట్లు తెలిపారు. చర్చల్లో గుర్తింపు సంఘం అధ్యక్షులు సత్యపాలరావు, సెక్రెటరీ భీమిని మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు శంకర్, కాల్వ సతీష్ రెడ్డి, హెచ్ఆర్ హెడ్ ఆనంద్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.




# కేశవపట్నంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**- 82 ద్విచక్ర వాహనాలు, 18 ఆటోలు,1 మాక్స్ స్వాధీనం- 120 మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి తనిఖీలు- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఇచ్చోడ , సూర్య మేజర్ న్యూస్**

గురువారం తెల్లవారు జామున ఓ వైపు వర్షం కురుస్తుంది. సమయం ఉదయం ఐదు గంటల సమయం. ఇళ్లలో ఉన్నవారు కొందరు అప్పుడే నిద్ర నుండి లేస్తున్నారు, మరికొందరు ఇంకా నిద్రలోనే ఉన్నారు. ఇంతలోనే జుయ్,జూయ్ అంటూ పోలీసుల వాహనాలు గ్రామాన్ని చుట్టుముట్టారు. ఎవ్వరు కూడా బయటకు వెళ్ల కుండా పకడ్బందీగా జిల్లా ఎస్పీ అధ్యర్యంలో 120 మంది పోలీసులు బంధిలో ఆ గ్రామం వెళ్లింది. స్వయంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొనడం విశేషం. స్మగ్లింగ్ గ్రామంగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ మండలంలోని కేశవ పట్నం గ్రామంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి ప్రజల రక్షణ,సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్



(కార్డెన్ అండ్ సెర్చ్)లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఉదయం ఐదు గంటల నుండి 120 మంది సిబ్బందితో ఉట్నూర్ అడిషనల్ ఎస్పి కాజల్ సింగ్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 82 ద్విచక్ర వాహనాలు,18ఆటోలు,ఒకమ్యాక్స్ వాహనం తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గంజాయికై తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.వర్షాన్ని



సైతం లెక్కచేయకుండా ఇచ్చోడ మండలంలోని కేశవపట్నం గ్రామానికి చేరుకోని ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మొదటగా గ్రామాన్ని అధికారులతో కలిసి తిరిగి విద్యార్థులకు చదువుపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తల్లిదండ్రులు యువతకు చదువుకునేలా ప్రోత్సహించాలని, చదువు వలన భవిష్యత్తు, మంచి పేరు లభిస్తాయని సూచించారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. ఒకే గ్రామం నుండి గత ఐదు సంవత్సరాలలో 90 కేసులు నమోదు అయ్యాయని, ఇక నుండి సన్మార్గంలో వెళ్లాలని సూచించారు. గ్రామంలో నమోదైన రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లను పరిశీలించడం జరుగుతుందని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనని వారిపై ఒక సంవత్సరం పాటు పరిశీలించి రౌడీ షీట్లను, సస్పెక్ట్ షీట్లను ఎత్తివేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమంగా కలప రవాణ, చెట్లను నరికి వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఉండాలని ఎలాంటి గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. రాత్రి సమయాలలో అనవసరంగా తిరగరాదని, ఈవిటీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, ఇచ్చోడ సిఐ బండారి రాజు, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఎస్సైలు వి విష్ణువర్ధన్,వి సాయన్న,ఎల్ శ్రీకాంత్, ఇమ్రాన్, డి రాధిక, పూజ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

# శివాలయంలో శ్రీ శార్వాణి కూచిపూడి నృత్యా ప్రదర్శన

**నస్పూర్, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:** నస్పూర్ నాగార్జున కాలనీలోని శివాలయంలో శ్రీ శార్వాణి కూచిపూడి నృత్యాలయం, గురువారం గజ్జె పూజ, నృత్య ప్రదర్శన, చూపరులను ఆకట్టుకుంది. కూచిపూడి నృత్యంలో సంవత్సరం పాటు శిక్షణ తీసుకున్న 22 మంది విద్యర్థినులకు, మొదటి సారి కాలికి గజ్జె కట్టి, సంప్రదాయ పద్ధతిలో గురువు డాక్టర్ భార్గవి ప్రేమ్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు. గజ్జె పూజతో పాటు, నృత్యాలయ విద్యార్థులు, చేసిన సాంప్రదాయ కూచిపూడి నృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీ శార్వాణి నృత్యాలయ ఎండీ ప్రేమ్ చందర్, భార్గవి మాట్లాడుతూ, నృత్యాలయం తరపున చేసిన మూడవ గజ్జె పూజ అని, గతంలో గజ్జె పూజ చేసుకొన్న తమ విద్యార్థులు, ఇపుడు అనేక వేదికల పైన అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కళ ఉత్సవ్ లో తమ విద్యార్థి రక్షిత, ప్రథమ బహుమతి సాధించి మంచిర్యాల జిల్లా తరపున, త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగి పోటీ లో ఎంపిక అయిందని అన్నారు. నృత్యాలయ గురువు భార్గవి 800 నృత్య ప్రదర్శనలు ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు, సాధించి లండన్ పార్లమెంట్లో సన్మానం కూడా అందుకున్నారని తెలిపారు. మన సంప్రదాయ ప్రాచీన కళ అయిన కూచిపూడి నృత్యాన్ని, ఈ ప్రాంతంలోని వారికి నేర్పించి, వారిచే జాతీయ స్థాయిలో ప్రదర్శన ఇప్పించడమే, మా ముఖ్య ఉద్దేశ్యం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జె పూజ పిల్లలతో పాటు, నృత్యాలయ సీనియర్ విద్యార్థులు, తల్లితండ్రులు, కూడా పాల్గొన్నారు.





# జనరల్ మేనేజర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం బతుకమ్మ వేడుకలను నిర్వహించినారు. ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు ఉమారాణి వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో, తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగలో, ఆడపిల్లలు, మహిళలు పూలతొ బతుకమ్మను అలంకరించి, పాటలు పాడుతూ, ఆడుతూ ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను చేసుకుంటారని, అన్నారు. బతుకమ్మ సమయంలో పాడే పాటలు తెలంగాణ జానపద సాహిత్యానికి, సంప్రదాయాలకు అద్దం పడతాయని, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను పూజించి, చివరిరోజు సద్దుల బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేయడం సంప్రదాయమని, అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే. వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం అనిల్ కుమార్, డీజీఎం ఇంటర్నల్ ఆడిట్ నాగలక్ష్మి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అటవీ ప్రాంతంలో విద్యుత్ లైన్లు ఉండకూడదు
# బీ వైల్డ్ లైఫ్ టాస్క్ ఫోర్స్ అధికారులు

**కాగజ్నగర్ , సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**
వన్యప్రాణుల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవడంలో భాగంగా అటవీ ప్రాంతంలో విద్యుత్ లైన్లు ఉండకుండా చూడాలని వైల్డ్ లైఫ్ టాస్క్ ఫోర్స్ టీం విద్యుత్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని డిపిఓ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో టాస్క్ ఫోర్స్ సభ్యులు సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలో విద్యుత్ వైర్లు లేకుండా చూడాలన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న విద్యుత్ వైర్లు తొలగించి రెవెన్యూ భూమిలో నుండి వేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా వేసే వైర్లతో అటవీ జంతువులే కాకుండా పలు సందర్భాల్లో మనుషులు కూడా మరణిస్తున్నారన్నారు. కావున అటవీ శాఖ అనుమతి లేని కరెంట్ లైన్లను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు ఎఫ్ ఆర్ ఓ అనిల్ కుమార్, సిఐలు రవీందర్, రాణా ప్రతాప్, మూసావిర్,సద్దాం, విద్యుత్ శాఖ ఈఈ శేష రావు, ఎడిఇ కౌటల జె.రాజేశ్వర్,ఎఇ సిర్పూర్ ఇర్ఫాన్ అహ్మద్,ఎఇ బెజ్జూర్ అంజల్ పాల్గొన్నారు.




## గ్రామాలను అభివృద్ధి చేయడమే
# కర్మయోగి అభ్యాన్ ఉద్దేశం
### - కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు జితేంద్ర సింగ్

**నేరడిగొండ. సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్.** కేంద్ర ప్రభుత్వం 80 కోట్లతో దేశంలోని 1,50 గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు జితేంద్ర సింగ్ తెలిపారు. ఆది కర్మ యోగి అభ్యాన్ లో భాగంగా గురువారం మండలంలోని గిరిజన



గ్రామాలను తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు జితేంద్ర సింగ్ మండలంలో లింగట్ల గుండు గూడా గ్రామ పంచాయతీలలో పర్యటన సందర్భంగా గిరిజనులు గుస్సాడి నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. లింగట్ల రాజుల వెంకటాపూర్ గ్రామపంచాయతీలలోని కార్యక్రమం అమలులో గ్రామ అభివృద్ధి కార్యచరణ ప్రణాళికను, గ్రామసభ, గ్రామ సోషల్ మ్యాపింగ్ నిరుద్యోగ యువత గుర్తింపు, గ్రామ అభివృద్ధి వనరుల గుర్తింపు వంటి అంశాలను పరిశీలించి ఆయన సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పరిశీలకుడు జితేంద్ర సింగ్ మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం 80 వేల కోట్లతో దేశంలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు.ఐదు సంవత్సరాలలో లక్ష గ్రామాలను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయటానికి లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అదిలాబాద్ జిల్లాలో ఒక 150 గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయటం ఆది కర్మయోగి అభ్యన్ ఉద్దేశమని తెలిపారు. అలాగే మండలంలోని 12 గ్రామపంచాయతీలను ఆది కర్మయోగి అభ్యన్లో భాగంగా అభివృద్ధి అమలవుతుందని వారు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి నిరుద్యోగ యువతీ, యువతకు నైపుణ్య శిక్షణ ఉపాధి వంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడమే కర్మయోగి అభ్యన్ ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ చౌక వద్ద బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, 11వ వార్డులో మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖానాపూర్ శాఖ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, జిల్లా నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, నాయకులు ఇనుముల స్వామి, పిట్టల భూమన్న, పుప్పాల పవన్, కొండ సురేష్, బత్తుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**భైంసా టౌన్,సెప్టెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**
బైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చారు.అనంతరం ఆటపాటలతో మరియు నృత్యాలతో ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచములోనే పువ్వులను భక్తితో పూజించే సంస్కృతి మన యొక్క తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమని, సమాజములో ఆరోగ్యము, శ్రేయస్సు మరియు సంతోషము కొరకు మహిళలు సామూహికంగా అమ్మవారిని కొలిచే పండగ మన బతుకమ్మ అని అన్నారు.. అంతేకాకుండా బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి ముష్కం ప్రసన్నరాణి, ముష్కం తన్విశ్రీ,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,కళాశాల అధ్యాపకులు హరిత,శ్రీదేవి,మధు మరియు కళాశాల విద్యార్థులు ఉన్నారు.




# మాసాయిపేటలో బదిలీపై వెళ్ళిన ఉద్యోగికి సన్మానం

**కడెం,సెప్టెంబర్25, సూర్య మేజర్ న్యూస్:**
కడెం మండలంలోని మాసాయిపేట్ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె శివయ్య ఇటీవలే పదోన్నతి పై జిపిఓగా మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామానికి బదిలీ కావడం జరిగింది ఈ సందర్భంగా గురువారం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రేషన్ షాప్ డీలర్ల సంఘం కడెం మండల అధ్యక్షుడు కె రాజేశ్వర్, గ్రామ విడిసి అధ్యక్ష కార్యదర్శి గ్రామ పెద్దలు,గ్రామస్తులు బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి శివయ్యకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు రత్నాల రాజేష్ ,విడిసి మాజీ అధ్యక్షుడు షేక్ అహ్మద్,రాజేష్, ప్రసాద్, శ్రీనివాస్, సి హెచ్ గంగన్న ,నీలి అరవింద్,బుర్ర గంగన్న, రవి ,అశోక్ గ్రామ పెద్దలు, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


**మందమర్రి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి



మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, నీటిపారుదల శాఖ డి.ఈ. శారద లతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కష్టాల కడలిలో కార్యదర్శులు






**-నిధులు లేవు... నిర్వహణ ఎలా?**
**- నిలిచి పోయిన ఎస్ ఎఫ్ సి నిధులు**
**- ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్న పంచాయతీ కార్యదర్శులు**

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

### ప్రత్యేక కథనం:

తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ అతిపెద్ద పండుగ.. గ్రామాల్లో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జనాభాకనుగుణంగా గ్రామపంచాయతీల్లో ఉన్న జనరల్ ఫండ్ నుండి నిధులు వాడుకునే వెసులుబాటు ఉండడంతో గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ పండుగ వేడుకల కోసం ఘనంగా ఏర్పాట్లు చేసేవారు. సర్పంచ్ పదవి కాలం ముగిసి పంతొమ్మిది నెలలు దాటినా ఇంతవరకు ఎన్నికలు నిర్వహించలేదు. అప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులే అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలను నెట్టుకొస్తున్నారు. కాగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో గ్రామాలకు వచ్చే సెంట్రల్ ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ ఫండ్స్ నిలిచిపోయాయి. కాగా ఇదివరకే బతుకమ్మ వేడుకలు ప్రారంభం కాగా జరుగబోయే బతుకమ్మ పండగ దృష్ట్యా, పంచాయతీ కార్యదర్శులకు గుబులు పుట్టుకుంది. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేకపోవడం,ఉన్న ఖాతాలను ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు బతుకమ్మకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో అవి అమలు అయ్యేలా కనిపించడం లేదు. నిధులు లేవని. పండుగ నిర్వహణ ఎలా చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 18 గ్రామపంచాయతీలకు గానూ పెద్ద గ్రామపంచాయతీలకు 50వేలు, చిన్న గ్రామపంచాయతీలకు సుమారు 20 వేలు వరకు ఖర్చు అవుతుందని, ఇప్పటికే అప్పులు చేసి గ్రామపంచాయతీల్లో చిన్న, చితకా పనులు చేశామని, పండుగ కోసం మళ్లీ అప్పులు తెచ్చి ఏర్పాట్లు చేయాలంటే ఆర్థిక భారం తలకు మించిన భారంగా మారుతుందని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. ప్రత్యేకాధికారులు ఉన్నా వారు ఆర్థిక విషయాల్లో పట్టించుకోవడంలేదని వాదనలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇటు పాలకవర్గాలు లేక, నిధులు రాక, అటు ప్రత్యేకాధికారులు పట్టించుకోక అడకత్తెరలో పోకచెక్కలా కార్యదర్శులు నలిగిపోతున్నారు.

#### కష్టాల కడలిలో గ్రామ కార్యదర్శులు..

గ్రామ కార్యదర్శులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమయానికి నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గ్రామ పంచాయతీలలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులే అయిదు నెలలుగా ట్రాక్టర్ డీజిల్తో పాటు ఇతరత్రా మరమ్మతుల కోసం సొంత డబ్బులను వెచ్చిస్తున్నారు.దీనికి తోడు అధికారులు అప్పగిస్తున్న పలు సర్వేలతో ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ పాలన భారం అంతా పంచాయతీ కార్యదర్శులపైనే పడుతోంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమ్మతు పనుల నిర్వహణ బాధ్యత,సిబ్బంది జీతభత్యాలు, పన్నుల వసూళ్లు, ఆదాయ, వ్యయం లావాదేవీలు, నెలవారి చెల్లింపులు తదితర విషయాలన్నీ పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తోంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మరీ అప్పులు చేసి జీపీ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని కార్యదర్శులు వాపోతున్నారు.

#### నిలిచిపోయిన ఎస్ ఎఫ్ సి నిధులు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించాలని గ్రామపంచాయతీకి 50వేలు స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నిధుల నుండి విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయగా, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా ఏర్పాట్లు చేసేవారు. గ్రామ పంచాయతీల ఖాతాలు ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో సంవత్సరం గడిచినా ఆ నిధులు ఇంకా ట్రెజరీలోనే మూలుగుతున్నాయి. మళ్లీ పండుగ రూపంలో కార్యదర్శుల నెత్తిన పిడుగు పడినట్లయింది. పండుగ నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు. మానసిక,ఆర్థిక ఒత్తిడి అనుభవిస్తున్న పంచాయతీ కార్యదర్శులు.

#### రాష్ట్రంలో మానసిక, ఆర్థిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ఉద్యోగి పంచాయతీ కార్యదర్శులు మాత్రమే..

గత ఇరవై నెలలుగా సెంట్రల్, స్టేట్ ఫైనాన్స్ నిధులు నిలిచిపోవడం,గ్రామ పంచాయతీలలో డబ్బులు లేకపోవడంతో ఒక్కో పంచాయతీ కార్యదర్శి ఇప్పటి వరకు సుమారు రూ.2 లక్షల నుండి 5 లక్షల వరకు అప్పులు తెచ్చి ఖర్చు పెట్టినట్లుగా సమాచారం. ఓ వైపు గ్రామాల్లో చిన్న సమస్య వచ్చినా ప్రజలు,నాయకులు విరుచుకుపడేది మరో వైపు ఉన్నతాధికారులు విరుచుకుపడేది కార్యదర్శులపైనే. ఎవరికీ కోపం వచ్చినా బలయ్యేది జిపి కార్యదర్శులే,గ్రామాల్లో పనులు చేసి అప్పులపాలయ్యామని, గత సంవత్సరం పండుగ నిధులు ఇంకా రాలేదని, మళ్లీ పండుగ నిర్వహణ అంటే చాలా కష్టంగా మారుతుందని పలువురు కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి గత సంవత్సరపు పండుగ నిధులు విడుదల చేసి, బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు నిధులు విడుదల చేయాలని గ్రామ పంచాయతీల కార్యదర్శులు కోరుతున్నారు.

## బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ బ్యూరో,సెప్టెంబర్25,సూర్య మేజర్ న్యూస్**

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసిక జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి బ్యాంకర్లు, అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. వెనుకబడిన తరగతుల ప్రజలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు, వీధి వ్యాపారులు, విద్యార్థులకు రుణ మంజూరులో ఆలస్యం చేయకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రుణాలు అందజేయాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలని, విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు.



ప్రజలకు ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలు, వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకులకు వచ్చే ప్రతి ఒక్కరికీ సమయానుకూలంగా, మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, ఆర్బీఐ ఏజీఎం శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం

**కాసిపేట, సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణలో భాగంగా దసరా సెలవులలో ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. కాసిపేట మోడల్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న 25మంది విద్యార్థులకు మందమర్రి పట్టణంలోని శ్రీవైష్ణవి కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ లో వృత్తి విద్య శిక్షణలో భాగంగా 10 రోజుల పాటు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని ఎలక్ట్రానిక్స్ & హార్డ్వేర్ వొకేషనల్ ట్రైనర్ పి.అశోక్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల్లో వృత్తి



పరమైన నైపుణ్యాలు పెంపొందించుటకు ఈ కార్యక్రమం రూపొందించారని,రాష్ట్రంలోని అన్ని మోడల్ స్కూల్‌లలో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతో పాటు సత్వర ఉపాధి కొరకు సమాంతరంగా వృత్తి విద్యా కోర్సులు కూడా అందిస్తున్నాట్లు తెలిపారు.ఈ ఇంటర్న్షిప్ కార్యక్రమంలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ &హార్డ్వేర్ లో వృత్తి విద్యా శిక్షణ అందించి, శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించి, కార్యక్రమ పురోగతిని పరిశీలించారు. విద్యార్థులందరూ సెలవులలో సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి, కంప్యూటర్ విద్య, హార్డ్వేర్-ఇన్‌స్టాలేషన్, వివిధ పరికరాల వాడకంలో మెళకువలు నేర్చుకుని విద్యలో మరింత ఉన్నతంగా రాణించాలని ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, వొకేషనల్ ట్రైనర్ అశోక్ విద్యార్థులకు సూచించారు.ఈ అవకాశం కల్పించిన ఓరియన్ ఎడ్యుటెక్ ఏజెన్సీకి,వొకేషనల్ కోఆర్డినేటర్ పి.కిషన్‌కి, వొకేషనల్ ట్రైనర్ పి.అశోక్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎయిర్ పోర్ట్ అధికారిని కలిసిన ఎంపీ నగేష్

**బోథ్,సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రయాణికులు/భారత వైమానిక విమానాలు



తిరిగేందుకు వీలుగా విమానాశ్రయ ఏర్పాటుకు గత ఏప్రిల్‌లో భారత వాయుసేన పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ఢిల్లీ లో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సుజోయ్ దే ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ ఎయిర్ పోర్ట్ అధికారితో విమానాశ్రయ నిర్మాణ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులను ప్రారంభించాలని ఎంపీ కోరగా ఎయిర్ పోర్ట్ అధికారి సానుకూలంగా స్పందించారని ఎంపీ నగేష్ ఒక ప్రకటన లో తెలిపారు.

## ఈ నెల 26, 27 తేదీలలో

### ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం**

**మంచిర్యాల,సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 9:30 గంటలకు చాకలి ఐలమ్మ జయంతి, 27వ తేదీన ఉదయం 9:30 గంటలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, అనధికారులు, సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# మండల స్థాయి అధికారులు సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యా శాఖలో మండల స్థాయి అధికారులు పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన విద్యా విభగం సమగ్ర సమీక్ష వర్క్ షాప్‌లో మండల విద్యాధికారులు, గిరిజన అభివృద్ధి అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ రీసోర్స్ పర్సన్, సిబ్బందికి శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాల వారీగా మౌలిక వసతులపై తనిఖీలు నిర్వహించి నివేదికలు సిద్ధం చేసి మండల విద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ద్వారా ధ్రువీకరించి, సి ఆర్ పి లు సేకరించిన క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎక్సెల్ ఫార్మాట్‌లో సమర్పించాలని తెలిపారు. విద్యార్థుల ప్రొఫైల్,పూర్తి స్థితి,




ఉపాధ్యాయుల ప్రొఫైల్, యుడైస్‌లో ప్రధానోపాధ్యాయుల వివరాలు, పర్యవేక్షణ, తక్షణ సవరణలు, విద్యార్థుల ఆధార్ అప్‌డేట్ స్థితి, ఆధార్ లేని విద్యార్థుల వివరాల ద్వారా ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం,ఎం.బి.యు., ఆధార్ ధృవీకృత విద్యార్థులకు అపార్ సంఖ్యల సృష్టి, పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల రిలీస్ రిక్వెస్టుల క్లియరెన్స్, డ్రాప్‌బాక్స్‌లో అప్‌లోడ్ చేయబడిన విద్యార్థుల నివేదికల సమీక్ష, పాఠశాల ఫెసిలిటీ & మెయింటెనెన్స్ గ్రాంట్ల ఖాతా వివరాల ధృవీకరణ,డిజిటల్ పరికరాల ప్రస్తుత స్థితి పర్యవేక్షణ ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. పాఠశాల సమాచారం పారదర్శకంగా, సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఆబిద్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ముందు ధర్నా

**కెరమెరి సెప్టెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బాబేఝరి మహారాజ్ గూడ గ్రామంలో విద్యుత్




ట్రాన్స్ఫర్మర్ చెడిపోయిందని గత నాలుగు రోజుల నుంచి విద్యుత్ లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు అధికారులకు చెప్పిన స్పందించకపోవడంతో సోమవారం మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. గ్రామంలో విద్యుత్ లేక అటవీ ప్రాంతం కావడంతో పాములు ఇండ్లలోకి వస్తున్నాయన్నారు రాత్రివేళ చిన్న పిల్లలు ఒంటికి వెళ్లడానికి భయపడుతున్నారన్నారు పిర్యాదు చేసిన ఎందుకు పట్టించకుంటాలేరని అధికారులను ప్రశ్నించారు. వెంటనే తమ గ్రామానికి విద్యుత్ సరఫరా చేయాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాథోడ్ గోపాల్, రాథోడ్ సుభాష్, మూట ఎల్లయ్య, రాజు, చిన్ను, పండిత్ తదితరులు ఉన్నారు. ఈ విషయ,పై విద్యుత్ ఏ,ఇ రమేష్ ని చేరవానిలో వివరణ కోరగా ఈ విషయం ఆదివారం సాయంత్రం తమ దృష్టికి రాగానే మహారాజ్ గూడ కు విద్యుత్ సిబ్బందిని పంపించి ట్రాన్సారం కాలిపోయింది అని సిబ్బంది చెప్పడంతో వేరే ట్రాన్సర్ పంపించి బిగిస్తున్నట్లు సోమవారం సాయంత్రం కల్లా విద్యుత్ సరఫరా అందించనున్నట్లు తెలిపారు.

# డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం



జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి. లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఏడాది గడుస్తున్న జిల్లాలోని అన్ని పాఠశాలలో మౌళిక వసతులు కల్పించేందుకు టాయిలెట్స్, విద్యుత్, బోర్ వెక్స్ ,తదితర ఇ జి ఎస్ లో మంజూరైన పనులను వేగవంతం చేయాలని , పనులు పెండింగ్ లో ఉంచకుండా , నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని ఎం ఇ ఓ లను ఆదేశించారు . త్రాగు నీరు, మెజర్, మైనర్ పనులను పెండింగ్ వర్క్స్ పై దృష్టి సారించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా విద్యాశాఖ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో మౌలిక సదుపాయాల పనులు, ఇ జి ఎస్ కింద పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, పాఠశాలలలో వర్షపు నీటి నిల్వ పైకప్పుల ప్రణాళిక, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణం వంటి ప్రధాన అంశాలపై చర్చ జరిగింది.సమీక్షలో విద్యాశాఖ, డి ఆర్ డి ఓ,,డి డి టి డబ్ల్యూ, సిపిఒ, మున్సిపల్ శాఖ, అన్ని డి ఇ ఇ లు, ఏ ఇ ఇ ఎస్ లు తదితర అధికారులతో పాటు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# వాట్సాప్ గ్రూపులో రెచ్చగొట్టేలా పోస్ట్ పెట్టిన వ్యక్తి అరెస్ట్

## - టాంజానియా దేశంలో ఉంటూ ఇరు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ పెట్టిన వ్యక్తి ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు, రిమాండ్ - ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో నందు డిటైన్ చేసిన అధికారులు - ఇరువర్గాల మధ్య గొడవలకు దారి తీసేలా,పోలీసులను కించపరిచేలా వాట్సాప్ గ్రూపుల నందు వాయిస్ మెసేజ్‌లు, టెక్స్ట్ మెసేజ్లు చేసిన నిందితుడు- నిందితుని పాస్ పోర్ట్ ,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం - డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

షేక్ ఇర్ఫాన్ కుర్షిద్ నగర్ ఏప్రిల్ నెలలో ఆదిలాబాద్ కు చెందిన రౌడీషీటర్ కైంచి సలీం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా పోస్ట్ పెట్టినందుకు అతనిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం



జరిగిందని,అతనిని అరెస్టు చేయడం జరిగిందని,ఆ సంఘటనపై నిందితుడు షేక్ ఇర్ఫాన్ టాంజానియా దేశంలో ఉంటూ ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించినటువంటి సిల్సిల అనే వాట్సప్ గ్రూపు యజమానిగా వ్యవహరిస్తూ, వాట్సాప్ గ్రూపు నందు పోలీసులను కించపరిచేలా, ప్రజాశాంతికి భంగం కలిగించేలా విమర్శలు చేసి ఇరు వర్గాల మధ్య గొడవలు దారి తీసేలా పోస్టులు పెట్టినందుకు గాను అతనిపై ఏప్రిల్ 15వ తారీఖున ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయిందని, అతను ఇతర దేశంలో ఉన్నందున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిఫార్సు మేరకు అతనిపై ఇమిగ్రేషన్ అధికారులు లుక్ అవుట్ సర్కులర్ జారీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనతో మంగళవారం టాంజానియా నుండి ముంబై అంతర్జాతీయ విమానాశ్రయానికి రాగా, ఇదివరకే ఇతనిపై ఎల్ఓసి జారీ అయిన విషయాన్ని గుర్తించిన ఇమిగ్రేషన్ అధికారులు అతనిని పట్టుకొని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయ పోలీసులకు అందజేయడం జరిగింది. జిల్లా పోలీసులకు సమాచారం ఇవ్వగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై పీర్ సింగ్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం అతనిని పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ఇతనిని గురువారం న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టగా 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.ఇది వర్గాల మధ్య చిచ్చుపెట్టేలా గొడవలకు దారి తీసేలా పోస్టులు పెట్టిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. వాట్సప్ గ్రూపుల నందు సోషల్ మీడియాలో నందు పోలీసులను కించపరిచేలా, పోలీసు విధులకు భంగం కలిగించేలా, మనోభావాలకు దెబ్బతీసేలా పోస్ట్ పెట్టిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇతని వద్దనుండి ఒక పాస్ పోర్ట్ ,రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసు కోవడం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ఎస్ఐ పీర్ సింగ్, విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామంలో సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఏడుగురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయంగా



మంజూరు చేయించిన 2,32,500 రూ.ల సీఎం రిలీఫ్ చెక్కులను బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించడంతో లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌదరి నానయ్య, మాజీ ఎంపీటీసీ కల్పనా-రంగన్న, బిజెపి నాయకులు కొండు తిరుపతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నాదీ అనుకుంటే స్వచ్ఛత పరిదవిల్లుతుంది

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

మనం నిత్యం సంచరించే ప్రదేశం నాదీ అనే భావన ప్రతి వ్యక్తికి కలిగినప్పుడు స్వచ్ఛత పరిదవిల్లుతుందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున గోలేటి సంత వద్ద ఒక రోజు ఒక గంట ఒకే సమయం పేరిట నిర్వహించిన శ్రమధాన్ లో పాల్గొన్నారు. అధికారులు, ఉద్యోగులతో కలిసి గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వికులు అవలంభించిన జీవన విధానాలు పాటిస్తే పరిసరాల శుభ్రత తో పాటు ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఇంటిని ఎలాగైతే శుభ్రంగా ఉంచుకుంటామో ప్రయాణ సమయంలో కుడా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకుడు ఆనంద్, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, పిఓ ఎన్ ఉమాకాంత్, డీజీఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహారా, డీజిఎం (సివిల్) ఎస్.కె మదీనా బాషా, ఇంచార్జి ఎన్విరాన్మెంట్ అధికారి రమేష్ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## టిషాట్ నిపుణలో మస్కాపూర్ ఉపాధ్యాయుడు కుర్ర శేఖర్

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యా చానెల్ టిషాట్ నిపుణ హైదరాబాద్ స్టూడియో ద్వారా గురువారం ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసే విధానంపై లైవ్ లో ప్రసారమైన కార్యక్రమం లో మస్కాపూర్ ఉన్నత పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ కుర్ర శేఖర్ పాల్గొన్నారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ జాతీయ ఉపకార వేతనానికి అర్హులు. ఎంపికైన వారికి 12 వ తరగతి వరకు ఏడాదికి 12వేల చొప్పున వస్తాయి. ఈ ప్రక్రియలో కీలకమైన దరఖాస్తు చేసే విధానం పై విద్యార్థులు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు టిషాట్ చానెల్ యాజమాన్యం అనుమానాల నివృత్తి కోసం లైవ్ ప్రోగ్రాం నిర్వహించింది. ఈ సందర్భంగా కుర్ర శేఖర్ ఈ జాతీయ ఉపకార వేతన లక్ష్యం, విద్యార్థులకు ఉపయుక్తమైన సమాచారం అందించారు. పలు అనుమానాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా మస్కాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.




## నిరుద్యోగ యువతకు గ్రామీణ కౌశల్ యోజన కింద ఉపాధి కల్పిస్తున్నాం: ఎమ్మెల్యే

**కాగజ్నగర్ ,సెప్టెంబర్ 25 ,సూర్య మేజర్ న్యూస్:**
దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన కింద సిర్పూర్ నియోజకవర్గ యువతకు నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి కల్పన కల్పిస్తున్నట్టు సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈ రోజు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన అంత్యోదయ మరియు ఏకాత్మక మానవ వాదం అనే నినాదాల స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని, సమాజంలో చిట్టచివరనున్న వ్యక్తి జీవితాల్లో కూడా వెలుగులు ఉదయించాలనే సంకల్పంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అతని ఆశయ సాధనకు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన అనే కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా కాగజ్ నగర్ పట్టణంలో నిరుద్యోగ యువతి, యువకులకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు పీజీ చేసిన యువతకు ఉచిత భోజనంతో పాటుగా వసతి సదుపాయం కల్పించి, ప్రత్యేక నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన లక్ష్యంతో శిక్షణ సంస్థను కాగజ్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, కావున కాగజ్ నగర్ పట్టణంలోని తన కార్యాలయాన్ని సంప్రదించి నిరుద్యోగ యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకుని ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, పెద్ది హరీష్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### వాంకిడిలో ఘనంగా
## రాజా బావు కోబ్రాగడే 100వ జయంతి

**వాంకిడి సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**
నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి, భారత రాజ్యసభ డిప్యూటీ చైర్మన్గా, ఆర్పిఐ పార్టీ జాతీయ అధ్యక్షునిగా విశిష్ట సేవలందించిన రాజా బావు కోబ్రాగడే 100వ జయంతి వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎస్ ఐ



జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్ మాట్లాడుతూ 1958 నుండి 1984 వరకు నాలుగు సార్లు రాజ్యసభ సభ్యునిగా, 1969 నుండి 1972 వరకు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్గా రాజా బావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బ్రతికున్న రోజుల్లోనే ఆయనను దత్తపుత్రుడిగా భావించి, తాను స్థాపించిన ఆర్పిఐ పార్టీకి అధ్యక్షునిగా నియమించారని గుర్తుచేశారు. భారతదేశంలో బహుజన రాజ్యాధికారాన్ని స్థాపించాలనే లక్ష్యంతో ఆర్పిఐ పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లి ప్రజాన్యాయవాదిగా గుర్తింపు తెచ్చుకున్న మహనీయుడని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షుడు శ్యామ్రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజీ జాడే, చునార్కర్ భీమరావు, ఉప్రే పితంబర్ తదితరులు పాల్గొన్నారు.

### జిఎం కార్యాలయంలో
## బతుకమ్మ ఆటపాట సంబురాలు

**మందమర్రి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**
బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిఎం కార్యాలయ మహిళా ఉద్యోగినిలు బతుకమ్మ ఆటపాట సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా మహిళ ఉద్యోగులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతమంది బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలందరికీ చాలా ప్రత్యేకమైనదని వారు అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆటపాట సంబరాలలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. అలాగే దుర్గాదేవి ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఇన్చార్జ్ పర్సనల్ మేనేజర్ ఎండి ఆసిఫ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, జిఎం కార్యాలయంలోని అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఒ.డి లు పాల్గొన్నారు.

## ఉవ్వెత్తున లేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఉద్యమం

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఉద్యమం ఉవ్వెత్తునలేస్తుంది. డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీలో అప్పటి నాయకులు అవకతవకలు చేశారని, అప్పటి మున్సిపల్ పాలకవర్గంలో కొందరు కౌన్సిలర్లు డబుల్ బెడ్ రూమ్ లను అమ్ముకున్నారని, నిరుపేదలకు కాకుండా ధనవంతులకు ఇండ్లు కట్టబెట్టినారని ఆరోపిస్తూ ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.గతంలో పేదలకు ప్లాట్లు ఇవ్వాలని సాగిన ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకుడు, తనకు డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు



రాగానే పేదలను మరచిపోయినాడని డబుల్ బెడ్ రూములు రాని ప్రజలు ఆయనపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 130 ఇండ్లను సర్వే చేస్తేనే 31 మంది అనర్హులు బయటపడినప్పుడు, మొత్తం ఇండ్లను సర్వే చేస్తే ఇంకా ఎంతమంది బయటపడతారు అని పేద ప్రజలు అంటున్నారు. అనర్హులను తొలగించాలని తాము సాగిస్తున్న ఉద్యమం చూసి, భయపడిపోయిన కొందరు అనర్హులు డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులను వెంటవేసుకొని ఖానాపూర్ తహాసిల్దార్ ను కలిసి, ఇండ్లకు త్వరగా పట్టాలు ఇవ్వమని వినతి పత్రం సమర్పించడం చూస్తుంటే ఇందులో ఇంకా కొందరు అనర్హులు ఉన్నారని విషయం అర్థమవుతుందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ బాధితులు అందరూ శుక్రవారం రోజు సమావేశం ఏర్పాటు చేసుకొని, తహాసిల్దార్ ను కలువనున్నట్లు తెలుస్తుంది. రోజురోజుకు ఊపందుకుంటున్న ఉద్యమమును చూస్తుంటే రాజకీయ నాయకుల గుండెలు దడదడలాడుతున్నట్టు అర్థమవుతుంది. అనర్హులకు అడ్డదారిలో ఇండ్లను అమ్ముకున్న నాయకులను బయటకు తీస్తాం, వారి భరతం పడతాం అని శపథం చేస్తున్న ప్రజలను చూస్తుంటే, రాజకీయ నాయకుల రాజకీయ భవిష్యత్తు ఏమిటో అర్థమవుతుంది. డబుల్ బెడ్ రూమ్ ఉద్యమం ఇంకా ఎక్కడిదాకా వెళ్తుందో వేచి చూడాల్సిందేనని ప్రజలు అనుకుంటున్నారు.

### సిద్దిపేటకు చెందిన ఇద్దరు
## అడ్వకేట్స్ ను తక్షణమే అరెస్టు చేయాలి

**నిర్మల్ ప్రతినిధి సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట అడ్వకేట్స్ ను తక్షణమే అరెస్టు చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రత్నం బుధవారం ప్రకటనలో డిమాండ్ చేసారు.భారత అత్యున్నత న్యాయస్థానం, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై కులపరమైన వ్యాఖ్యలు చేసిన ఇద్దరు సిద్దిపేట అడ్వకేట్స్ సభ్యత్వాన్ని తెలంగాణ బార్ కౌన్సిల్ రద్దు చేయాలన్నారు. అలాగే సిద్దిపేట బార్ కౌన్సిల్ సైతం వారు న్యాయవాద వృత్తిలో కొనసాగకుండా ..చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ ఇద్దరు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.లేదంటే ఎస్సీ ,ఎస్టీ న్యాయవాదులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ అడ్వకేట్స్ చేసిన అవమానకర వ్యాఖ్యలతో మొత్తం తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ ల గౌరవం పోయిందన్నారు.




### అల్ఫోర్స్ గర్ల్ జూనియర్ కళాశాలలో
## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**నిర్మల్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**
అల్ఫోర్స్ గర్ల్ జూనియర్ కళాశాలలో 'సైబర్ నేరాలపై అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ వన్ టౌన్ ఎస్.ఐ. ఎస్. శ్రావణి ముఖ్య ఉపన్యాసకురాలిగా పాల్గొన్నారు. విద్యార్థినులు,




అధ్యాపకులు మరియు కళాశాల ప్రిన్సిపల్ ఈ సదస్సులో పాల్గొనటం జరిగింది. ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యం సైబర్ నేరాల ప్రమాదాలు, అవగాహన, జాగ్రత్తలు ముఖ్యాంశాలపై అవగాహన పొందారు. ఉపన్యాసం ద్వారా డిజిటల్ యుగంలో సురక్షితంగా వ్యవహరించడం, ఫిషింగ్, హ్యాకింగ్ వంటి సైబర్ మోసాల నుండి రక్షణ తీసుకోవడం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శనం ఇవ్వబడింది. కళాశాల వర్గాలు ఈ కార్యక్రమాన్ని అత్యంత విలువైనదిగా, విద్యార్థినుల భద్రత కోసం ఒక కీలక అవగాహన చర్యగా అభినందించాయి.

## అభివృద్ధి లో భాగంగా క్రమశిక్షణ కమిటీ ఎన్నిక

**నిర్మల్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కమలానగర్ కాలనీవాసులు కాలనీ అభివృద్ధిలో భాగంగా మహిళలందరూ కలిసి కమలానగర్ క్రమశిక్షణ కమిటీ



అధ్యక్షురాలుగా, మహిళా అధ్యక్షురాలుగా లక్ష్మీ నరసమ్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడతానని ఈ సందర్భంగా తెలియజేసారు. మహిళా సలహాదారులుగా బర్కుంట లక్ష్మి, రాధా, దీపికా రెడ్డి, వనితమ్మ ,భారతి, సంధ్యారాణి ధనలక్ష్మి, అంజలి తదితరులను ఎన్నుకున్నారు.

### ఘనంగా ప్రభుత్వ కళాశాల అధ్యాపకుని
## పదవి విరమణ కార్యక్రమం

**భైంసా టౌన్,సెప్టెంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బాలానంద్ పదవీ విరమణ కార్యక్రమాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శివరంజని మాట్లాడుతూ బాలానంద్ తన ఉద్యోగవృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరిప్రసాద్, వినోద్, రజనీకాంత్, గంగయ్య, హాఫిజ్ తదితరులు ఉన్నారు.



సూర్య

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

## ఆర్పిఐ (అథవాలే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

**మందమర్రి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్పిఐ (అథవాలే) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన గుడికందుల తిరుపతిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ నియామక పత్రం అందచేశారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన తిరుపతిని ఆర్పిఐ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామకమైన తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మరోవైపు ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే విదంగా తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గరిగ వెంకటేశ్వర్లు, ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు లక్కాకుల శ్రీనివాస్, కార్యదర్శి దర్శనాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందనున్న జిఎం కు సన్మానం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:** ఈ నెలలో పదవి విరమణ



పొందనున్న జీఎం (వర్క్ షాప్ అండ్ ఎనర్జీ మేనేజ్మెంట్)ఫిటజరాల్డ్ ఏసు రత్నం ను బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి బెల్లంపల్లి ఏరియా అధికారులతో కలిసి గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం వర్క్ షాప్ అండ్ ఎనర్జీ మేనేజ్మెంట్ ఏసు రత్నం మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా తన ఉద్యోగ జీవితాన్ని సింగరేణిలో వచ్చిన సాంకేతికత, ఉద్యోగుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ఏరియా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టు జిఎం కె. రాజమల్లు, ఏరియా ఇంజనీర్ కృష్ణమూర్తి, పిఓ ఎన్. ఉమాకాంత్ అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఉద్యోగం సాధించిన బోథ్ యువకుడు

**బోథ్ ,సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్ :** బోథ్ మండలంలోని సీనియర్ జర్నలిస్ట్ కరిపే మల్లేష్ - రేవతిల కుమారుడు సాయి కమల్ తాజాగా విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపికయ్యారు. సాయి కమల్ ఇదివరకే నిర్మల్ జిల్లాలో మిషన్ భగీరథ ఏఈగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. డీఎస్పీ ఉద్యోగం సాధించిన సాయి కమల్ కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , స్నేహితులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



## ఎలుగుబంటి దాడిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలం, మైలారం గ్రామంలోని దుబ్బపల్లికి చెందిన అర్ష మారయ్య, గావిడి మల్లేష్ పత్తి చేనులో పనులు చేస్తుండగా మూడు ఎలుగుబంట్లు ఆకస్మికంగా దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్తులు వెంటనే స్పందించి గాయపడిన వారిని 108 లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




# జిల్లాలో దొడ్డి దారిన బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ

### - తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మహిపాల్ యాదవ్

**నిర్మల్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో దొడ్డి దారిన బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మహిపాల్ యాదవ్ ఆరోపించారు. గురువారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలన నుంచి వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్ లాగ్ పోస్టులను గుట్టు చప్పుడు కాకుండా దొడ్డి దారిలో భర్తీలు జరుగుతున్నాయన్నారు. అక్రమ దారిలో ఉద్యోగాలను కొనుక్కొని, సంపాదించాలని ప్రయత్నిస్తున్న వారిపై అలాగే అక్రమంగా డబ్బులు తీసుకుని భర్తీ చేయాలని చూస్తున్న అధికారులపై తాము పోరాటం చేస్తున్నామని వివరించారు. గత సంవత్సరం నుంచి హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ఇలా తెలంగాణ వ్యాప్తంగా అన్ని చోట్ల ధర్నాలు చేసి దొడ్డిదారి ఉద్యోగాలను ఆపేశామని తెలియజేసారు. అలాగే నిర్మల్ లో దొడ్డి దారిలో ఉద్యోగాలు భర్తీ జరుగుతున్నాయని మా దృష్టికి వచ్చిందన్నారు. గతంలో కూడా నిర్మల్ మున్సిపల్ లో ఏకంగా 44 పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. దీనికి ఎంక్వైరీ కమిటీ అధికారిక ఆర్డీవోను నియమించి, ఉద్యోగాలలో జరిగిన అవకతవకల గురించి పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని కోరడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఎటువంటి నివేదిక ఇవ్వలేదన్నారు. 44 ఉద్యోగాలను అంగట్లో సరుకులా వేలం వేసి అమ్ముకున్నారని మండిపడ్డారు. ఒక్కో పోస్టుకు లక్షల్లో వసూలు చేసినట్టు సమాచారం ఉందన్నారు. 2018 సంవత్సరంలో జేన్కోలో ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా కాంటాక్ట్ ఒప్పందంపై ఉద్యోగాలను భర్తీ చేసి, 2022లో పర్మినెంట్ చేసారన్నారు. వీరి వద్ద నుంచి ఒక్కో పోస్టుకు రూ .30 లక్షల దాకా డిమాండ్ చేసినట్టు సమాచారం ఉందన్నారు. ఇప్పటికే జేన్కోలో కరీంనగర్ మాజీ ఎంపీ సోదరుని కూతురికి ఎలాంటి పరీక్ష రాయకుండానే ఏ.ఈ పోస్టు ఇచ్చినట్టు జెన్కో ప్రభాకర్ రావు పై ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. నిర్మల్ లో కూడా కొన్ని శాఖల్లో దొడ్డిదారి ఉద్యోగాల భర్తీ కి ప్రయత్నాలు జరుగుతున్నాయని, పై అధికారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దొడ్డిదారిన జరిగే బ్యాక్ లాగ్ నియామకాలను అడ్డుకొని ,నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో విద్యార్థి నాయకులు కాశి, రాహుల్, సిద్ధార్థ, తదితరులు ఉన్నారు.


*దొడ్డి దారిన బ్యాక్ లాగ్ ఉద్యోగుల భర్తీ*



## పోషణ అభియాన్ కార్యక్రమం

### -ఆరోగ్యకరమైన జీవన శైలిపై అవగాహన ఉండాలి
### -అధిక చక్కెర, కొవ్వు, ఫాస్ట్ ఫుడ్ లకు దూరంగా ఉండాలి
### -పండ్లు, కూరగాయలు, మిల్లెట్ల వినియోగం పెంచాలి
### -ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

పోషణ అభియాన్ పోషణ మాసంలో భాగంగా మున్సిపాలిటీ లోని ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం ఆరోగ్యకరమైన జీవన శైలి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన



శైలిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శారీరక వ్యాయామం, సరైన నిద్ర, ఒత్తిడి తగ్గించే పద్ధతులు గురించి తగు ఉదాహరణలతో వివరించారు. ఊబకాయం నివారణకు జీవన శైలి మార్పులు ఎందుకు ముఖ్యమో అవగాహన కల్పించారు. అధిక చక్కెర, కొవ్వు, ఫాస్ట్ ఫుడ్ వల్ల కలిగే కలిగే నష్టాలను తెలియజేస్తూ స్థానికంగా లభ్యమయ్యే పండ్లు, కూరగాయలు, మిల్లెట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను వివరించారు. పిల్లలు, మహిళలు, పెద్దలకు సాధారణ వ్యాయామాలు, ఆటలు చూపించాలని, రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక చలనం అవసరమని పేర్కొన్నారు. పెద్దలకు సాధారణ వ్యాయామాలు, ఆటలు చూపించాలని, రోజూ కనీసం 30 నిమిషాలు శారీరక చలనం అవసరమని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ స్థాయిలో ఒబేసిటీ నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు (ఇంట్లో ఆరోగ్యకరమైన వంట, స్క్రీన్ టైం తగ్గించడం, తల్లిదండ్రుల ఆదర్శం చూపడం). తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ విజయ, అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, అంగన్వాడీ టీచర్స్ శాంత, కృష్ణవేణి, జ్యోతి, కిషోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి లో రైల్వే ఉద్యోగుల స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

దేశవ్యాప్తంగా రైల్వే శాఖ చ్వేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం బెల్లంపల్లి పట్టణం లోని రైల్వే ఇనిస్టిట్యూట్ ఆవరణలో రైల్వే ఉద్యోగులు గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏ. గోపి హాజరై ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఈఎన్ మాట్లాడారు. స్వచ్ఛత కార్యక్రమం రైల్వే ఉద్యోగులకు మార్గదర్శకమన్నారు. పరిసరాలు, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా కార్మికుల్లో, అదికారుల్లో ఉత్తేజం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏడీఈ ఎన్ గోపి అద్వర్యంలో రైల్వే కార్మికులు, ఉద్యోగులు గంట పాటు శ్రమాధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఈపీవే ప్రశాంత్, ఎస్ఎస్ఈ జెనరల్ శ్యామ్, హెల్త్ ఇన్స్పెక్టర్ బబ్లు, రామ్ మీనా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఛైర్మెన్ ఎస్. నాగరాజు, సెక్రటరీ జీ. సాంబా శివుడు, రైల్వే పారిశుద్య కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధిపనులు పారదర్శకంగా నిర్వహించాలి

### -డిఆర్డిఓ ఎస్. కిషన్

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎస్. కిషన్ అన్నారు. మండలం లోని 18 గ్రామ 2024-2025ఆర్థిక సంవత్సరం రూ. 3.75 కోట్ల




తో చేపట్టిన ఉపాధిహామీ పనులకు గాను ఈనెల 17 నుంచి 23 వరకు సోషల్ ఆడిట్ టీమ్ గ్రామాల్లో తనికీలు నిర్వహించారు.కాగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో అయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కూలీలకు పనులు కలిపించాలని, వేతనాల చెల్లింపులో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు. కొన్ని ప్రొసీజర్స్ లోపం వల్ల రూ. 4వేలు పెనాల్టీలు,రూ. 1839 రికవరీ మొత్తం రూ. 5839 రికవరీ కి



ఆదేశించారు.ఈకార్యక్రమం లో ఎంపీడీఓ సరోజ, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కిరణ్,సోషల్ ఎస్ టీ ఎం వేణు, ఏపీఓ వేణుగోపాల్, ఎస్ ఆర్పీ సాయిలు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

## లాభాల వాటా విషయంలో యాజమాన్యం ఒంటెద్దు పోకడ

**మందమర్రి, సెప్టెంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

లాభాల వాటా విషయంలో ప్రభుత్వం, యాజమాన్యం ఒంటెద్దు పోకడగా ప్రవర్తించారని బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ అన్నారు. గురువారం మందమరి ఏరియా కేకే5 గనిని సందర్శించిన ఆయన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేము నికర లాభాల నుండి 35% అడిగామని కానీ ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం కలిసి ఒంటెద్దు పోకడతో 34శాతంతో సరిపెట్టారని, అలాగే కాంట్రాక్టు కార్మికులకు పదివేల రూపాయలు చెల్లించాలని కోరామని, కానీ 5500 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. సొంత ఇంటి పథకం పెరిక్స్లు ఇన్కమ్ టాక్స్ మారుపేర్ల విషయం కొత్త గనులు తదితర అంశాలను దసరా తర్వాత యూనియన్ తో చర్చిస్తామని తెలిపారు. కేకే5 గని కి నాణ్యమైన డ్రిల్ రాడ్స్ లేక కోల్ కట్టర్ కార్మికులకు ఇబ్బంది అవుతుందని, ఈ సారి జరబోయే స్ట్రక్చర్ సమావేశంలో చర్చించి నాణ్యమైన డ్రిల్ రాడ్స్ తెప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, పంగ చంద్రశేఖర్, బుక్య రాజేందర్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

